నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు 10


## పి.వి.సేవలు ఎంతో చిరస్మరణీయం

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః భారత రత్న మాజీ ప్రధాని తెలంగాణ ముద్దు బిడ్డ పి.వి. నరసింహరావు భారతదేశానికి అందించిన మహోనీయ సేవలు ఎంతో చిరస్మరణీయంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పి.వి. 21వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పి.వి. జ్ఞాన భూమిని ఆయన సందర్శించి,పి.వి. సమాధివద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నడపడంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఐదు సంవత్సరాల్లో ఏన్నో సంస్కరణలు తెచ్చి ప్రభుత్వాన్ని నడిపారని, పి.వి. చూపిన విధానాలు,మార్గదర్శకత్వాన్ని ముందుకు తీసుకెళ్లె అవసరం మనపై ఉందన్నారు.ఆర్థి అంశాల్లో భారతదేశం ఈ రోజు నిలబడిందంటే ఆయన చేసిన సంస్కరణలే తగిన నిదర్శనమన్నారు. అంతకు ముందు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి జ్ఞాన్ భూమివద్ద పి.వి. నమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.వి. తెచ్చిన సంస్కరణలు,ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్,మాజీ రాజ్యసభ సభ్యులు కె.వి.పి. రామచంద్రరావు, మాజీ మంత్రి పోన్నాల లక్ష్మయ్య,పి.వి. కుటుంబ సభ్యులు ,కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు తదతరులు పాల్గొన్నారు.

## సర్వీసు రోడ్డుకు అనుమతి ఇవ్వండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ ప్రజలకు 100 ఫీట్ల రోడ్డుకు సర్వీసు రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాద వ్ తో పాటుగా రైల్వే, జిహెచ్ఎంసి ప్రాజెక్టు అధికారులతో కలిసి పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా నెహ్రూనగర్ ప్రజల సౌకర్యార్థం ఇక్కడ 100 ఫీట్ల రోడ్డులో సర్వీసు రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని అధికారులకు సూచించా రు. ఉత్తంనగర్ నుండి 100 ఫీట్ల రోడ్డు వయా ఇందిరా నెహ్రు నగర్ మీదుగా సికింద్రాబాద్ వరకు ఉందని ఈ 100 ఫీట్ల రోడ్డుకు ఇందిరా నెహ్రూనగర్, ఇతర కాలనీల ప్రజలకు సర్వీ సు రోడ్డు కోసం ఈ సందర్భంగా ఆయన మ్యాప్ ను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ అధి కారులతో పాటు స్థానిక నాయకులు మేకల రాముయాదవ్, జేఏసీ వెంకన్న, బైరు అనిల్, సిద్ధి రాములు, కాటంరాజు, రామచర్ల నర్సింగ్, మర్రి శీను, కిట్టు, నగేష్ గౌడ్, నర్సింగ్ రావు, అనిత, భాను, కావాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో తగ్గిన సైబర్ నేరాలు

### 2025 వార్షిక నేర నివేదిక విడుదల చేసిన సీపీ అవినాష్ మహంతి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది సైబర్ నేరాలు గణనీయంగా తగ్గాయని, ప్రజల్లో పెరిగిన అవగాహనే ఇందుకు ప్రధాన కారణమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఆయన 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. గతేడాదితో పోలిస్తే ఓవరాల్ క్రైమ్ రేట్‌లో పెద్దగా మార్పు లేదని, మొత్తం 37,243 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. అయితే సైబర్ క్రైమ్ మాత్రం 35 నుండి 40 శాతం తగ్గిందని, బాధితులు కోల్పోయిన డబ్బు (ఓనీన్ఛిడ ఒనీబబ) రూ.793 కోట్ల నుంచి రూ.440 కోట్లకు తగ్గిందని వివరించారు. ముఖ్యంగా 117 డిజిటల్ అరెస్ట్ కేసుల్లో బాధితులకు రూ.96.76 లక్షలు తిరిగి ఇప్పించగలిగామన్నారు.

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం ? ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్:** మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈ ఏడాది 575 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి, 1,228 మందిని అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. నిందితుల నుంచి రూ.16.85 కోట్ల విలువైన 1,524 కిలోల మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక ట్రాఫిక్ విషయానికి వస్తే.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గాయని (15,706 కేసులు), రూ.239 కోట్ల విలువైన చలాన్లు విధించామని చెప్పారు. బ్లాక్ స్పాట్లపై దృష్టి సారించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, ఈ ఏడాది ప్రమాదాల్లో 850 మంది మరణించారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్' విధానాన్ని, ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.

**షీ టీమ్స్ – ఆపరేషన్ ముస్కాన్:** మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ముమ్మరంగా పనిచేశాయని, 3,315 మందిని డెకాయ్ ఆపరేషన్లలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని సీపీ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 2,298 మంది పిల్లలను రెస్క్యూ చేశామన్నారు. ఈ ఏడాది మిస్ వరల్డ్ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు.

# సెక్యూరిటీ గార్డులకు సౌకర్యాలు కల్పించడంలో సంస్థలు ముందుండాలి : ఐజీ రమేష్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సౌకర్యాలు కల్పించడంలో, హక్కులు కల్పించడంలో సంస్థల అధినేతలు ముందుండాలని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రమేష్ అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కరానికి తీసుకోవాల్సిన చర్యల పై సమగ్రంగా చర్చించేందుకు అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఏ పి ఎస్ ఏ ) మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం లో సోమవారం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెల్ఫేర్ సమ్మిట్ ను నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు చేస్తున్న కషి ఎనలేనిదని, కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు మరిచిపోలేమని ఐజీపోలీస్ రమేశ్ అన్నారు. వారి సేవానిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఇదే విధంగా సెక్యూరిటీ గార్డులు ప్రతి ఒక్కరిలో భగవంతుడ్ని చూస్తూ సేవ చేయాలన్నారు మరోవైపు వారికి సరియైన సౌకర్యాలు కల్పించడంలో కంపెనీ అధినేతలు ముందుండాలని పోలీసు డిపార్ట్ మెంట్ కూడా వారికి అన్ని రకాలు సహాయసహకారాలు అందించడానికి ముందుంటుందని తెలిపారు ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలను పెంచడం, వేతన సవరణ చట్టం వంటి అంశాలపై చర్చించారు. 44 వేల క్రితం ప్రారంభమైన ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థ ప్రాముఖ్యత వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ఆప్సా పనిచేస్తుందని అన్నారు. ఇందులో చర్చించిన అంశాలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీపోలీసు రమేశ్ రెడ్డి, మాజీ డీజీపీ స్వరణ్ జీత్ సేన్ , ఆప్సా చైర్మన్ భాస్కర్ రెడ్డి, సక్యూరిటీ టుడే ఎడిటర్ జీబీ సింగ్ పాల్గొన్నారు. దేశంలో 50వేల సెక్యూరిటీ ఏజన్సీలు వున్నాయని వాటిలో కోటిమంది దాకా పనిచేస్తున్నారు .వారు రాత్రనక పగలక అహర్నిశలు కష్టపడి కాపు కాస్తున్నారని సెక్యూరిటీ టుడే ఎడిటర్ జీబీ అన్నారు. దేశంలోనే మొదటిసారి సెక్యూరిటీ గార్డుల సంక్షేమం కోసం ఓ కార్యక్రమం అప్సా చేపట్టిందని దీని తర్వాత దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామని సెక్యూరిటీ గార్డుల సంక్షేమమే అప్సా పరమావధని ఆ సంస్థ చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం గర్వంగా వుందని మాజీ డీజీపీ స్వరణ్ జిత్ సేన్ అన్నారు. మరో ప్రభుత్వాలు కూడా కార్మిక చట్టాలను తప్పకుండా పాటించి వారికి వేతన సవరణ చేపట్టాలని ప్రభుత్వలను డిమాండ్ చేశారు. వేరే రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలుగు రాష్ట్రాల్లో గార్డులకు వేతనాలు చాలా తక్కువగా వున్నాయని అన్నారు. వేతన సవరణ చేస్తే వారికి స్కిల్ వున్న గార్డులు అందించగలమని అప్సా తెలిపింది.. ఈసందర్భంగా రాష్ట్రంలో అలుపెరుగకుండా సేవలు అందిస్తున్న గార్డులకు అవార్డులను అందించారు

# పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్‌లోని శుభోదయ కాలనీలో కొనసాగుతున్న పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా పార్క్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులను పరిశీలించి, నాణ్యతతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా శుభోదయ కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీ వాసులు డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సమస్యలపై దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్, ఆయా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేము నా యక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఎస్ సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కాలనీ అధ్యక్షులు ఇట్టబోయిన నర్సింహా, కాలనీవాసులు గాఫరు తదితరులు కాలనీ పాల్గొన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు నుంచి ఆశీర్వాదం అందుకున్న మహేష్ బ్యాంక్ వైస్ చైర్మన్ గోవింద్‌రాఠి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః మహేష్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గోవింద్ రాఠి నేపథ్యంలో మర్యాద పూర్వకంగా భాతర మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడునికల్సి ప్రత్యేకంగా ఆయననుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం వెంకయ్యానాయుడు ప్రత్యేకంగా గోవింద్‌రాఠిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ వినియోగదారుల దినోత్సవం






హయత్ నగర్, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం మరియు కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలేజ్ ప్రిన్సిపల్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి వినియోగ దారుడు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆన్లైన్ మార్కెట్ లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఓ వినియోగదారుడా మేలుకో.. నీ హక్కులను కాపాడుకో, "సురక్షిత ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు "అనే నినాదం 2025 సంవత్సరానికి థీమ్ గా నిర్ణయించబడ్డదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి. రాజు, అసోసియేట్ ప్రొఫెసర్, మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, బీదర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం నుంచి విచ్చేసి విద్యార్థులకు వినియోగదారుల హక్కుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఏదైనా వస్తువు కొన్నప్పుడు యూజర్ మాన్యువల్ లో, వినియోగదారులకు నియమ నిబంధనలు, కంపెనీ వారిని సంప్రదించడానికి వినియోగదారులకు హక్కులు ఉంటాయని, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నర్సింహా, కామర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రమాదేవి, శారద, బాల నాయక్, శ్రీపతి నాయుడు, రమాదేవి, యాదగిరి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తోట నాగేష్‌కు చిన్ననాటి మిత్రుల ఆత్మీయ సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: యాదాద్రి జిల్లా,వాసాలమర్రి రామశెట్టిపల్లి వార్డ్ మెం బర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట నగేష్ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభసంధర్భంగా ఆయన స్నేహి తులు ఘనంగా సన్మానించారు. ఇందులో ఆయన క్లాస్ మెట్ ట్రాన్స్ పోర్ట్ అధినేత చిక్కరాజు, మాతృ శ్రీ ఇంజనీరింగ్ కళాశాల లైబ్రరీయన్ గుజ్జ మనోహర్ లు తమ చిన్న నాటి మిత్రుడైన తోట నాగేష్ ను పూలబొకే, శాలువాతో సన్మానించి అభినందనలు తెలి యజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ చిన్ననాటి మిత్రుడు తోట నాగేష్, వాసాలమర్రి రామశెట్టిపల్లి గ్రామ వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని ఆయనకు శుభాకాంక్ష లు తెలిపారు. వాస్తవానికి తోట నాగేష్ తన కుటుంబం తో కలిసి 35 ఏళ్ల కిందటనే హైద రాబాద్ నగ రానికి వచ్చి మౌలాలిలో స్థిరప డ్డారని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళడం లో మౌలాలిలో ఆయన చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం బీఆర్ఎ స్ సీనియర్ నాయకు డిగా, కాలనీ అధ్యక్షుడు గా ఇక్కడి ప్రజలకు సేవలందిస్తూనే, వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ రంగంలో అడుగిడి ఓ ప్రముఖ బిల్డర్ గా ఎదిగారన్నారు. తన పుట్టిన ఊరుకి సేవ చేయాలనే ఓ మంచి లక్ష్యంతో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న యాదాద్రి జిల్లా, వాసాల మర్రి రామశెట్టి పల్లి వార్డ్ మెంబర్ గా తోట నగేష్ పోటీ చేశారని వారు చెప్పారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ, పేదలకు సాయం చేసే గుణం ఉన్న తోట నాగేష్ తన సేవా కార్యక్రమాలతో ఆ గ్రామంలో అందరికీ సుపరిచితుడు కావ డంతో వార్డుమెంబర్ గా ఆయనను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారని తెలి పారు. ఈ సంద ర్భంగా తోట నాగేష్ మాట్లా డుతూ వాసాల మర్రి రామశెట్టిపల్లి వార్డ్ మెంబర్ గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. తనను కలిసి,ఆత్మీయ సన్మానం చేసి అభినందించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల అంద రి సలహాలు, సూచనలతో రామశెట్టిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకు వెళ్ళడానికి తన శాయ శక్తులా కృషి చేస్తానని తోట నాగేష్ స్పష్టం చేశారు

# ఎర్రగడ్డ ఆయుర్వేద ఆసుపత్రిలో నిధుల గోల్మాల్

## విజిలెన్స్ విచారణ పూర్తి ? త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక

హైద్రాబాద్/మేజర్ న్యూస్: ఎర్రగడ్డలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో రోగుల ఆహార ఖర్చుల పేరుతో జరిగిన నిధుల గోల్మాల్ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు విచారణను పూర్తి చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ నివేదికను సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు త్వరలో అందజేయనున్నట్లు సమాచారం. ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు అందడంతో ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఆసుపత్రి తాత్కాలిక సూపరింటెండెంట్ నిర్వహించిన ఆడిట్‌లో ఆహార ఖర్చుల బిల్లుల్లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నట్లు బయటపడింది. ఆసుపత్రిలో మొత్తం రెండు వందల నాలుగు పడకలు ఉన్నప్పటికీ, రోజుకు సగటున నలభై నుంచి యాభై మంది మాత్రమే అంతర్గత రోగులుగా ఉంటున్నట్లు విచారణలో తేలింది. అయితే లెక్కల్లో మాత్రం రోజుకు నూట ఎనభై నుంచి రెండువందల మందికి ఆహారం అందించినట్లు చూపించి బిల్లులు సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. ప్రతి నెలా గరిష్టంగా నాలుగు లక్షల యాభై వేల రూపాయల వరకు ఆహార బిల్లులు వచ్చినప్పటికీ, అందులో సగానికి పైగా నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. విజిలెన్స్ అధికారులు నిర్వహించిన దర్యాప్తులో ఈ ఆరోపణలు ఎక్కువ మేరకు నిజమేనని తేలినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న పలువురు అధికారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో సేకరించిన ఆధారాలతో నివేదికలు సిద్ధం చేసిన విజిలెన్స్ అధికారులు, బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వ్యవహారశైలిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని ఆసుపత్రిలో పని చేస్తున్న కొందరు కింది స్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విచారణ కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తమ అక్రమ కార్యకలాపాలను యథాతథంగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, అక్రమంగా సంపాదించిన సొమ్ముతో తమపై ఉన్న ఆరోపణల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

# జలమండలి అధికారులతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్షా సమావేశం



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఉన్న జలమండలి కార్యాలయంలో డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం నారాయణ, మేనేజర్ సునీత లతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి, డ్రైనేజీ, జఉఆ, రోడ్ల సమస్యలపై జలమండలి అధికారులతో సమీక్ష జరిపినట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. రోడ్డు కట్టింగ్ సమయంలో త్రాగునీటి పైప్‌లైన్, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాక తవ్విన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, పెండింగ్‌లో ఉన్న యూజీడీ రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్య పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్త ప్రతిపాదనలతో ముందుకు రావాలని కార్పొరేటర్ శ్రీకాంత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా శుద్ధిలో తెలంగాణ దేశానికి జాతీయ ప్రమాణం-సి.ఈ.సి. కమిషనర్ జ్ఞానేష్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్‌కుమార్ నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ,ఇంటెన్సీవ్ రివిజన్ విషయంలో తెలంగాణ త్వరలోనే దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తుందని,ఇటీవల బీహర్‌లో విజయవంతంగా పూర్తి అయిన ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను ప్రమాణంగా తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులను ఉద్దేశించి సి.ఈ.సి. కమీషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల వ్యవస్థకు బి.ఎల్.ఓ.లే వెన్నెముకఅని,వారి నిబద్ధత,కృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశం ఏన్నికలను ఏలా నిర్వహిస్తుందో తెలుసుకోవాలనే ఆసక్తితో గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. బీహర్‌ను ఉదాహరణగా ప్రస్తావిస్తూ,అక్కడ నిర్వహించిన భారీ ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ ఏలాంటి లోపాటు లేకుండా పూర్తిఅయిందని,ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 7.5కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో ఒక్క ఫిర్యాదుకూడా నమోదు కాకపోవడం,రీ పోలింగ్,రీ కౌంటింగ్ అవసరం లేకపోవడం విశేషమని,ఈ విజయానికి కారణమైన బీహర్ బి.ఎల్.ఓ.లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ విస్తీర్ణం




కెనడాకంటే పెద్దదని పేర్కొన్న జ్ఞానేష్‌కుమార్,సమగ్ర ఓటర్ల జాబితా శుద్ధి పూర్తి అయిన తర్వాత రాష్ట్రంలో ఏన్నికల పరిపాలన ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన ఏన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్‌రెడ్డి,జి.హెచ్.ఎం.సి.కమీషనర్ ఆర్.వి. కర్ణన్,సీనియర్ డిప్యూటీ సి.ఈ.సి.పవన్‌కుమార్ శర్మ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, బి.ఎల్.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ

## ఒన్ టైమ్ స్కీమ్‌ను వినియోగించుకోండి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఒన్ టైమ్ స్కీమ్ (ఖీఖి) ? 2025-26 రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలపై భారీ ఊరట నిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ పథకం ప్రకారం, ఆస్తి పన్నుపై పేరుకుపోయిన పాత వడ్డీ లో 90 శాతం వడ్డీని ప్రభుత్వం మాఫీ చేస్తోంది. ఈ రాయితీ పొందాలంటే, పన్ను చెల్లింపుదారులు తమ అసలు ఆస్తి పన్ను మొత్తం తో పాటు మిగిలిన 10 శాతం వడ్డీని ఒకేసారి (ఒబి నీన్ఫి ఐనీ) చెల్లించాల్సి ఉంటుందని గాంధీ వివరించారు. మిగిలిన 90 శాతం వడ్డీ పూర్తిగా రద్దు చేయబడుతుందని తెలిపారు. ఈ వన్ టైమ్ స్కీమ్ (ఖీఖి) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ ఆస్తులకు వర్తిస్తుంది. 2025?26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అమలులో ఉన్న ఈ పథకం ద్వారా, పాత ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారు కేవలం అసలు పన్ను మరియు 10 శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని, మిగిలిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం మినహాయిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. అందువల్ల, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఆస్తి పన్ను బకాయిలు వెంటనే క్లియర్ చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చిలో క్రిస్మస్ శోభ

## ఘనంగా యూత్-క్రిస్మస్ వేడుకలు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్-క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. చర్చి యూత్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ, సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ?యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించి, ఆకర్షణీయమైన నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ



సందర్భంగా చర్చి సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు రేవ్. ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్, యూత్ ఛైర్మెన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అయ్యప్ప కృపతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి కృపతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగ ర్ లో కత్తి స్వాములు శ్రీరాములు యాదవ్, మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమా నికి ఆయన హజరైనారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నిర్వాహకులు, అయ్యప్ప స్వా ములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆ వీడియో ఎలాగైనా కావాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 5న బర్త్డే సెలబ్రేషన్ కోసం భాను ప్రసాద్ కుటుంబ సభ్యులు హిమాయత్ నగర్ లోని జాలి డిస్ట్రిక్ట్ అనే ప్రైవేటు థియేటర్ ను బుక్ చేసుకున్నారు. వారే ప్రోగ్రాం కి చెందిన వీడియో తీసేటట్లుగా మాట్లాడుకున్నారు. సెలబ్రేషన్స్ అయ్యాక వీడియో కావాలంటూ థియేటర్ కు భాను ప్రకాష్ వెళ్లి అడగగా డిలీట్ అయినట్టు వారు సమాధానం ఇచ్చారు. దీంతో కోపోద్రక్తుడైన భాను ప్రకాష్ , ఆ వీడియో ఎలా అయినా కావాలంటు.. మిత్రులతో కలిసి సోమవారం స్టూడియో పై దాడి చేసి విధ్వంసం సృష్టించాడు. జరిగిన ఘటనపై స్టూడియో వారు నారాయణగూడ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భాను ప్రకాష్ సైతం థియేటర్ వారిపై స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో స్టేషన్ వారు థియేటర్లోని సిసి ఫుటేజ్ ని పరిశీలించి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లుగా తెలిసింది.

NOTICE
IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. NO. 5116 OF 2025
Between:
Mrs. Katpally Padmavati& others …… Plaintiffs
And
MRO/ Tahsildar & another ….. Defendants
To,
All Concerned
Please take notice that the above-said O.S. has been filed by the Plaintiffs praying the Hon'ble Court for declaration of legal heirs of Katpally Achyutha Reddy Alias Katipalli Achyutha Reddy. The Hon'ble Court has posted the above-said matter on 09.01.2025 for your appearance and objection if any. Please appear at 10:30 A.M. before the above-mentioned court on 09.01.2025 with any objections failing which the above-mentioned matter will be decided in your absence and on merits.
(By Order of Hon'ble Court)
Sd/- G. SRIHAR
Flat No. 504, CBR Monte Carlo
Kondapur, Ranga Reddy
9121155059

**IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT:HYDERABAD**
O.S. No : 1662 OF 2024
Between :
State Bank Of India ....Plaintiff
Vs
M/s MANASWI BAKERS & Others .....Defendant
TO
D1. M/s. MANASWI BAKERS Prop. Joundla Venu Gopal Reddy S/o Anji Reddy Aged about : 42 yrs; Occ. : Business S.No. 1, IDA Phase-2 Cherlapally, Ghatkesar Mandal, Hyderabad-500 051.
Whereas the Plaintiff Bank has instituted the suit for recovery of money against Defendant No. 1 for a sum of Rs. 1,18,287/- with current and future interest costs and other reliefs, the Hon'ble court posted above case on 06.01.2026 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
Date : 22.12.2025
Place : HYDERABAD.
// BY ORDER OF THE COURT //
**S.INDIRA DEVI**
ADVOCATE
H.NO : 17-1-388/P/18, Poornodaya Colony, Saidabad, Hyderabad, T.S.
Cell No : 9849972122

# అధికారుల నిర్లక్ష్యంతోనే అమాయకుల ప్రాణాలు పోతున్నాయి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః అధికారుల నిర్లక్ష్యంతోనే అమాయకుల ప్రాణాలు పోతున్నాయని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోవడం, నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో హయత్ నగర్ డిపో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారి నిరసనకు ఇద్దరు కార్పొరేటర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులు మధ్యలోనే నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భాగ్యలత నుండి హయత్ నగర్ వరకు ఎక్కడా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేకపోవడంతో రోడ్డు దాటే సమయంలో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే రోడ్డు దాటే క్రమంలో ఓ మెడికల్ విద్యార్థిని మృతి చెందడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రోడ్ విస్తరణ పనుల్లో భాగంగా హయత్ నగర్ సూర్య నగర్ , ఆర్టీసీ కాలనీ, ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ సర్వీస్ రోడ్లు పూర్తిగా నిర్మించకపోవడం వల్ల వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతు న్నారని అన్నారు. సర్వీస్ రోడ్లకు ఆనుకుని ఉన్న కాలనీ రోడ్లకు ఇప్పటివరకు బీటీ రోడ్డు లింక్‌లు నిర్మించకపోవడం వల్ల వాహనాలు అకస్మాత్తుగా ప్రధాన రోడ్డుపైకి రావాల్సి వస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సర్వీస్ రోడ్లు, సురక్షిత క్రాసింగ్ సదుపాయాలతో పాటు కాలనీ రోడ్లకు బీటీ లింక్ రోడ్లు కూడా వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇదే విధంగా వర్షాకాలంలో పూర్తిగా ధ్వంసమైన హయత్ నగర్%-%ఇంజాపూర్ రోడ్డును ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం వల్ల వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, భాగ్యలత పుల్లారెడ్డి స్వీట్ హౌస్ సమీపం, పోలీస్ స్టేషన్ యూ-టర్న్ వద్ద ఉన్న జాతీయ రహదారిపై రోడ్డును అటు%-%ఇటు దాటే సమయంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో ఒక దురదృష్టకర ప్రమాదం చోటుచేసుకుని, ఎంబీబీఎస్ చదువుతున్న యువతి తన తండ్రితో కలిసి రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురై, ఆ యువతి ప్రాణాలు కోల్పోవడం, ఆమె తండ్రికి తీవ్ర గాయాలు కావడం అత్యంత బాధాకరమని తెలిపారు. అదేవిధంగా లెక్చరర్స్ కాలనీ వద్ద నిన్న రాత్రి మరో యువకుడు ప్రమాదానికి గురికావడం, ఈ ప్రాంతంలో తక్షణ భద్రతా చర్యలు ఎంత అవసరమో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు శాశ్వత పరిష్కారం అవసరమని పేర్కొన్నారు. ఈ నిరసన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే గుర్తించి స్పందించినందుకు మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,మన్సూరాబాద్ డివిజన్ ప్రజల తరపున మరియు వివిధ కాలనీ సంక్షేమ సంఘాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు డీ ఈ శ్రీకాంత్, ఏ ఈ విశాల్, పోలీస్ సిబ్బంది,వివిధ కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడి నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, మార ణకాండలను ఖండిస్తూ మంగళవారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథపురం చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ గారు, విశ్వహిందూ పరిషత్ నాయకులు బాలాజీ, మణిమాల ,ఇంకా కిరణ్, ఫణీంద్ర శర్మ,సతీష్, అరుణ్, పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు




# జాతీయ ప్రఖ్యాత షూటర్‌గా గుర్తింపు సాధించిన కిషోర్



దుండిగల్ మేజర్ న్యూస్ : 2025 డిసెంబర్ 11 నుండి జనవరి 4, 2026 వరకు న్యూ ఢిల్లీలోని ప్రతిష్టాత్మక డాక్టర్ కర్ణీ సింగ్ షూటింగ్ రేంజ్‌లో 68వ జాతీయ పిస్టల్ పోటీల 2025 జరుగుతున్నాయి. యువతా వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ రైఫుల్ సంఘం నుండి నిర్వహించబడిన ఈ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మద్దతు అందించింది. దేశవ్యాప్తంగా టాప్ షూటర్లు పాల్గొని, అసాధారణ ప్రతిభ ప్రదర్శిస్తున్నారు. కాగా డిసెంబర్ 23న ఉదయం 9:00 గంటలకు 10-మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో కిషోర్ అద్భుత ప్రదర్శన ఇచ్చి, 545/600 స్కోర్ సాధించాడు. తెలంగాణా హెడ్ కోచ్ వరనాసి సందీప్ కుమార్ శిక్షణలో కిషోర్ అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. ఈ సాధన కిషోర్ షూటింగ్ కెరీర్‌లో ముఖ్య మైలురాయి అని, భారతీయ షూటింగ్ క్రీడలకు గర్వకారణం అని, కిషోర్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాల సాధించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్విరామంగా స్వాముల అన్నదాన కార్యక్రమం

### మంగళవారం అన్నదానం చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి - కవిత దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ అభయ ఆంజనేయ స్వామి కమిటి వారి ఆధ్వర్యంలో శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి - కవిత దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్, ఎం. సురష్‌గౌడ్, గురుస్వాములు గడ్డం దాసుగౌడ్, బి. మల్లేష్ యాదవ్, స్వాములు నీలా రాజశేఖర్‌గౌడ్, రాంబాబుగౌడ్, జగన్‌గౌడ్, సైదులు, శివ, వర్షిత్‌గౌడ్, సుకేష్ చారి, రవి, విష్ణు, బాలరాజు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, ఓబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు మహేష్‌గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశ్రీ హైస్కూల్‌లో ఈనెల 27వ తేదినుంచి విద్యాశ్రీ ఎక్స్‌పో--2025 ఎగ్జిబిషన్ ప్రారంభం-శ్యామ్‌వేరా



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జియాగూడలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన విద్యాశ్రీ హైస్కూల్‌లో ఈనెల 27,28వ తేదిల్లో రెండు రోజులపాటు విద్యాశ్రీ ఎక్స్‌పో-2025 ఏగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ వేరా పేర్కొన్నారు. మంగళవారం విద్యాశ్రీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరస్పాండెంట్ శ్యామ్‌వేరా ఏక్స్‌పో-2025 ఏగ్జిబిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా శ్యామ్‌వేరా ఆధ్వర్యంలో తమ పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతినుంచి 10వ తరగతికి చెందిన విద్యార్థుల సబ్జెక్టులు అయిన ఇంగ్లీషు,సైన్స్ ,హిందీ, తెలుగు, ఏ.ఐ. టెక్నాలజీ,ఐ.టి. పాఠ్యాంశాలనుంచి నేర్చుకున్న వాటిని ఏక్స్‌పో ఏగ్జిబిషన్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించి,ప్రదర్శనను తిలకించేందుకు విచ్చేసిన వారికి ఆయా సబ్జెక్టులకు సంబందించిన ప్రదర్శల గురించి వివరిస్తారన్నారు. లైవ్ కార్యక్రమాలు భారత దేశంలోని అన్ని ప్రాంతాల నృత్యాలు,బతుకమ్మ వేడుకలు,కైట్స్ ఫెస్టివల్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్,కుల్సుంపురా ఇన్‌ఛార్జీ ఇన్‌స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొంటున్నట్లు శ్యామ్‌వేరా తెలిపారు.

## సాయి నగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించాలి: కైతాపురం జితేందర్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని రంగారెడ్డి జిల్లా సిపిడిఓ జ్యోతిని కలిసి, హఫీజ్‌పేట్ డివిజన్ సాయి నగర్ బస్తీలోని అంగన్వాడీ కేంద్రం స్థలంలో ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం కిర్బీ షీట్లతో ఏర్పాటు చేసిన తాత్కాలిక గదిలో నడుస్తుండగా కరెంట్, వాష్‌రూమ్ వంటి కనీస వసతులు లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రం ముందు మస్కా కుంట చెరువు ఉండటం, ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అజిత్ సేనాపతి, రవి గౌడ్, జగన్ గౌడ్, రాజు గౌడ్, కార్తీక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి105ఏ నూతన కార్యవర్గం ఎన్నిక

▶▶ గవర్నర్‌గా సముద్రాల కృష్ణమూర్తి, సెక్రటరీ గా చామర్తి శ్రీనివాస్ ట్రెజరర్ గా కొత్త వెంకటేశ్వరరావు

▶▶ లక్ష్యం: 2026లో భారీ స్థాయి సామాజిక సేవా కార్యక్రమాలు. సీనియర్ గవర్నర్ల ఆశీస్సులతో సేవా రంగంలో నూతన అధ్యాయం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి105 ఏ నూతన కార్యవర్గ కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. 2026 సంవత్సర కాలానికి గాను నూతన గవర్నర్‌గా సముద్రాల కృష్ణమూర్తి, సెక్రటరీ చామర్తి శ్రీనివాస్ ట్రెజరర్ కొత్త వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జూబ్లీహిల్స్ పరిధిలోని ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.
నూతన కార్యవర్గ వివరాలు: గవర్నర్: సముద్రాల కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ: చామర్తి శ్రీనివాస్, ట్రెజరర్: కొత్త వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్-1: మహంకాళి నవీన్, వైస్ గవర్నర్-2: గుండా శ్రీనివాస్.

సేవలో ముందుంటాం – నూతన కమిటి ప్రకటన: ఈ సందర్భంగా గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, చామర్తి శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రాబోయే ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ వీ105 ఏ పరిధిలో వినూత్నమైన మరియు పేదలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సామాజిక బాధ్యతగా విద్య, వైద్యం, పేదల ఆకలి తీర్చే కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో మన డిస్ట్రిక్ట్‌ను ఆదర్శంగా నిలిపి, సేవా పథంలో ముందు వరుసలో ఉంచుతామని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ల అభినందనలు: గతంలో గవర్నర్లుగా సేవలు అందించి, ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి కమిటీల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న వాసవియన్లు సీనియర్ నాయకులు.. పిప్పల అశోక్, మాశెట్టి ఉపేందేర్, పిప్పల వీరేశం, గంప శ్రీనివాస్, చందా శ్రీధర్, వంకమామిడి రాజేందేర్, కొరతివాడ రాజేందర్, పుల్లూరి ప్రకాష్, మానేపల్లి రామారావు, బెజగం రాజేశ్వరావు, భానూరి నరసింహులు, యిరుకుల ప్రదీప్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, తమ పూర్తి సహకారాన్ని ప్రకటించారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఈ నియామకంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## 27న లింగోజిగూడలో విగ్రహాల ఆవిష్కరణ



కర్మన్‌ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్, అంబేద్కర్ చౌరస్తా లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంఈ నెల 27 (శుక్రవారం) సాయంత్రం 6.00 గంటలకు లింగోజిగూడ డివిజన్‌లో నిర్వహించనున్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతీకలైన ఈ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లింగోజిగూడ డివిజన్‌కు గర్వకారణంగా నిలవనుందని తెలిపారు.
ఈ సందర్భంగా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యశ్కి గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలసి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది.ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దేవరాజ్, కరుణ్ కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ మహత్తర కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ముత్తూట్ ఎగ్జిమ్ గోల్డ్ పాయింట్ కేంద్రం ప్రారంభం



హైదరాబాద్/ నిజామాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: 138 సంవత్సరాల చరిత్ర కలిగిన ముత్తూట్ పప్పాచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ)కి చెందిన ముత్తూట్ ఎగ్జిమ్ (ప్రైవేట్) లిమిటెడ్ నిజామాబాద్లో నూతనంగా గోల్డ్ పాయింట్ కేంద్రాన్ని ప్రారంభించింది.బంగారు ఆభరణాల వ్యాపారంలో శరవేగంగా విస్తరిస్తూ, దేశవ్యాప్తంగా 81వ శాఖను, తెలంగాణలో 8వ శాఖను ఇప్పటివరకు అందుబాటులో ముత్తూట్ ఎగ్జిమ్ తీసుకువచ్చింది. ఈ గోల్డ్ పాయింట్ కేంద్రం ద్వారా నిజామాబాద్ వాసులు తమ పాత లేదా ఉపయోగంలో లేని బంగారు వస్తువులను పారదర్శకంగా, శాస్త్రీయంగా విలువ నిర్ధారణ చేసి విక్రయించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. వినియోగదారుల సమక్షంలోనే బంగారం విలువ నిర్ధరించడం ఈ కేంద్రానికి ఉన్న ప్రత్యేకత. రూ.10,000 వరకు విలువైన బంగారానికి తక్షణ నగదు చెల్లింపులు, అంతకంటే ఎక్కువ మొత్తానికి ఐఎంపీఎస్, ఎన్ఐఎఫ్టీ లేదా ఆర్టీజీఎస్ ద్వారా చెల్లిస్తారు.
ఈ సందర్భంగా ముత్తూట్ పప్పాచన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముత్తూట్ ఎగ్జిమ్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ ముత్తూట్ మాట్లాడుతూ, "సాంస్కృతిక వారసత్వం, అభివృద్ధికి ప్రాధాన్యత ఉన్న నిజామాబాద్లో గోల్డ్ పాయింట్ కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఈ కేంద్రం ద్వారా శాస్త్రీయమైన, పారదర్శకమైన బంగారం రీసైక్లింగ్‌ను ప్రజలకు మరింత దగ్గర చేయనున్నాం. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్ ద్వారా వ్యక్తులు తమ బంగారం నిజమైన విలువను తెలుసుకోవడమే కాకుండా, సుస్థిర భవిష్యత్తుకు కూడా తోడ్పాటునందిస్తాం" అని తెలిపారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈవో కేయూర్ షా మాట్లాడుతూ, "నిజామాబాద్లో గోల్డ్ పాయింట్ కేంద్రం ప్రారంభం దేశవ్యాప్తంగా బంగారం రీసైక్లింగ్‌ను సమర్థవంతంగా విస్తరించాలనే లక్ష్యంతో మరో ముందడుగు పడింది. ఈ కేంద్రం ద్వారా ప్రజలు వినియోగంలో లేని బంగారాన్ని భద్రమైన, నమ్మకమైన, పారదర్శక ప్రక్రియ ద్వారా ఆర్థిక వన రులుగా మార్చుకునే అవకాశాన్ని పొందుతారు. ప్రజలకు మరియు పర్యావరణానికి మేలు చేసే పరిష్కారాలపై మా దృష్టి కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

### వివేకానంద నగర్ నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై, రైతుల సేవలను కొనియాడారు. రైతు దేశానికి వెన్నెముక అని, వారి కష్టానికి ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సల్మా సమర్థవంతంగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వేతా మాట్లాడుతూ, విద్యార్థుల్లో రైతులపై గౌరవ భావన పెంపొందించడమే ఈ వేడుక లక్ష్యమని తెలిపారు. ఉప ప్రధానోపాధ్యాయురాలు కవిత ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు రైతు వేషధారణలో నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో రైతుల ప్రాధాన్యతపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

### నారాయణ పాఠశాలలో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్‌సుఖ్‌నగర్‌లోని నారాయణ ఉన్నత పాఠశాలలో ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామానుజన్ చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గణితం పట్ల ఆసక్తి పెరిగి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితంలోని అద్భుతాలను ఆటపాటలు, నమూనా ప్రదర్శనలు, చిన్న నాటికల ద్వారా వివరించారు. గణిత సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు ఉపాధ్యాయులు, అతిథులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.ఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్.ఐ. రవిప్రసాద్ హాజరై మాట్లాడారు. రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలు భారతదేశానికి గర్వకారణమని పేర్కొంటూ, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏడీ అశోక్, వైస్ ప్రిన్సిపాల్స్ రిజ్వానా, షాలిని, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. రామానుజన్ జీవిత గాథ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిందని, ఇలాంటి వేడుకలు విద్యా జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

### ఆహుతులను ఆకట్టుకున్న షాన్విశ్రీ నాట్య ప్రదర్శన అద్భుతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సాయంత్రం షాన్విక శ్రీ అత్యంత అద్భుతమైన నాట్య ప్రదర్శన నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఆలయంలో ఆమె నాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అత్యంత అద్భుతంగా ఆమె ప్రదర్శించిన నాట్యానికి హాజరైన వారందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అదేవిధంగా షాన్విక శ్రీ చిన్నతనం నుంచే కూచిపూడి నాట్యాన్ని అభ్యసిస్తూ ప్రదర్శనలు ఇస్తున్న షాన్విక శ్రీ ప్రతిభను గమనించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వకంగా ఆశీర్వాదాలు తెలిపారు.

## టీటీడీ ఈవో ఆకస్మిక సందర్శన ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కార్యనిర్వాహక అధికారి అనిల్ కుమార్ సింఘాల్ మంగళవారం హిమాయత్నగర్లోని టిటిడి బాలాజీ ఆలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీ సందర్భంగా, ఆయన ఆలయ పరిపాలన , సౌకర్యాలను సమీక్షించారు . ఏర్పాట్లను అంచనా వేయడానికి భక్తులతో సంభాషించారు. ఆలయ పూజారులు కూడా కార్యనిర్వాహక అధికారిని కలిసి వివిధ మతపరమైన మరియు పరిపాలనా అంశాలపై ఆయనకు వివరించారు.

## మరుగున పడ్డ బంజారాల చరిత్రకు ప్రాణం పోస్తాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బంజారా వీరులకు మరణం లేదని, మరుగున పడ్డ వారి చరిత్రను వెలికి తీసి ప్రాణం పోస్తామని బంజారా భారత్ ఫౌండర్ చైర్మన్ , మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. మంగళవారం ఆయన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా భారత్ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత నెల 20న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ ఆవో బంజారా బచావో నంగార కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. బంజారాలు దేశ చరిత్రలో వీరులని కీర్తించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరంలో పోరాడి నేడు కేవలం ఓటర్లుగానే మిగిలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరి చరిత్రను, బంజారా లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి , ప్రధానమంత్రి కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులకు నివేదించటం జరిగిందన్నారు. అఖిలభారత బంజారా మహా సేవా సంఘం ద్వారా తమ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కొత్త సంవత్సరంలో బంజారాల చైతన్యం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతన సర్పంచులకు సన్మానం, నాగార్జునసాగర్ హారం, సేవాలాల్ జయంతి , బంజారా భారత్ సెమినార్స్, రథయాత్ర, కోర్ కమిటీ మీటింగ్ లు వంటివి ముమ్మరంగా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బంజారా భారత్ నేతలు హనుమాన్ నాయక్, బోనా నాయక్, రవి నాయక్ రాథోడ్, భీమా నాయక్ ,చందులాల్, అలీ పాల్గొన్నారు.

# గీతంలో వైభవంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. శివాజీ ఆడిటోరియంలో రంగు రంగుల గంటలు, నక్షత్రాలతో అందంగా అలంకరించి, క్రిస్మస్ కు వేడుకలకు ఉత్సాహభరితమైన, పండుగ వాతావరణాన్ని సృష్టించారు.హృదయపూర్వక స్వాగత వచనాలతో ఆరంభమైన వేడుకలు, ఆనందం, ఉత్సాహంతో నిండిపోయాయి. శ్రావ్యమైన క్రిస్మస్ గీతాలు పండుగ స్ఫూర్తిని ఆవిష్కరించి, ప్రేక్షకులను అలరించాయి. పలువురు గీతం విద్యార్థులు ఆత్మీయం గా పాడడంతో పాటు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలు, ఆలోచనాత్మక నేటివిటీ దృశ్యం ప్రదర్శించారు. ప్రేమ, శ్రద్ధ, భాగస్వామ్యం, మంచితనాన్ని వ్యాప్తి చేయడం.. వంటివన్నీ కలగలిసి క్రిస్మస్ శోభను రెట్టింపు చేశాయి. పండుగ దుస్తులు ధరించిన విద్యార్థుల ఉత్సాహం, ప్రకాశవంతమైన చిరునవ్వులు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. మానవాళి కోసం యేసుక్రీస్తు జననం, త్యాగంపై దృష్టి సారించి, క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పేలా ఒక ఆకర్షణీయమైన ఆంగ్ల నాటకాన్ని ప్రదర్శించారు. దాని శక్తివంతమైన సందేశం, ఉత్సాహభరితమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. వేడుకలలో మెరిసే నక్షత్రం, వెండి గంట, మిఠాయి కర్ర, పుష్పగుచ్ఛము, కొవ్వొత్తి, శాంతా క్లాజ్ వంటి క్రిస్మస్ ఆభరణాలు కనులు మిరిమిట్లు గొలపడంతో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాంతా క్లాజ్ ఉల్లాసంగా ఆడిటోరియం అంతా కలియతిరుగుతూ, ప్రేక్షకులలో ఆనందాన్ని నింపుతూ, బహుమతులను పంపిణీ చేశారు.కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్ క్రిస్మస్ యొక్క నిజమైన సారాంశం, విలువలను హైలైట్ చేస్తూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ వేడుకలలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ జయకర్ తదితరులు పాల్గొన్నారు.ఐక్యతకు ప్రతీకగా క్రిస్మస్ కేకును ఆచారబద్ధంగా కట్ చేసి, తినుబండాలన్నింటినీ అందరికీ పంచడంతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాంప్ వాక్, ఆటలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయిగా నిలిచాయి. ముందస్తు క్రిస్మస్ వేడుకలు బలమైన సమాజ భావనను పెంపొందించడంతో పాటు ప్రాంగణం అంతటా సామరస్యం, పండుగ ఉత్సాహాన్ని నింపాయి.

# భారత డెయిరీ రంగంలో విలువ ఆధారిత మార్పు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : 2025 సంవత్సరం భారత డెయిరీ రంగానికి ఒక ప్రత్యేకమైన, నిర్వచనాత్మక సంవత్సరంగా నిలిచిందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓ శ్రీదీప్ ఎన్. కేశవన్ తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో పాల ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గినప్పటికీ, భారతదేశంలో మాత్రం ధరలు స్థిరంగా కొనసాగాయని ఆయన పేర్కొన్నారు. ఇది బలమైన దేశీయ వినియోగం, స్వయం సమృద్ధిగా ఉన్న భారత డెయిరీ మోడల్ దృఢత్వానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఏడాది డెయిరీ రంగంలో ప్రోటీన్ ప్రధాన చర్చాంశంగా మారిందని శ్రీదీప్ ఎన్. కేశవన్ అన్నారు. పన్నీర్, పెరుగు వంటి ఉత్పత్తుల నుంచీ ఐస్‌క్రీమ్ వరకూ అన్ని విభాగాల్లో వినియోగదారుల ఎంపికలను ప్రోటీన్ విలువ ప్రభావితం చేసిందన్నారు. డెయిరీని కేవలం సంప్రదాయ ఆహారంగా కాకుండా, రోజువారీ పోషణగా వినియోగదారులు చూడటం ప్రారంభించారని తెలిపారు.వాతావరణ మార్పుల ప్రభావం ఈ ఏడాది తీవ్రంగా కనిపించిందని ఆయన చెప్పారు. దీర్ఘకాల హీట్‌వేవ్స్, అస్థిరమైన వర్షపాతం, వేసవి కాలంలో చోటుచేసుకున్న మార్పులు డిమాండ్‌పై ప్రభావం చూపడమే కాకుండా, పాల సరఫరా వ్యవస్థలను ఒత్తిడికి గురి చేశాయని వివరించారు. ఉత్పత్తి పరిమాణ వృద్ధి ఆశించిన స్థాయిలో లేకపోయినా, విలువ పరంగా వృద్ధి నిలకడగా కొనసాగిందని తెలిపారు.ఈ పరిస్థితులు డెయిరీ పరిశ్రమ ముడి సరుకుల విక్రయం నుంచి విలువ సృష్టించే దిశగా మలుపు తిరుగుతోందని స్పష్టం చేస్తున్నాయని శ్రీదీప్ ఎన్. కేశవన్ అన్నారు. నాణ్యత, స్వచ్ఛత, ప్రోటీన్, వినియోగ ప్రయోజనం వంటి అంశాలను వినియోగదారులు ప్రాధాన్యతగా చూస్తూ, వాటిని అందించే బ్రాండ్లకు అధిక విలువ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. విలువ ఆధారిత ఉత్పత్తులే పరిశ్రమకు స్థిరత్వం, వృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌లో విలువ జోడించిన ఉత్పత్తులు మొత్తం అమ్మకాలలో 39 శాతం వాటాను సాధించడంతో పాటు, 13 శాతం వృద్ధిని నమోదు చేశాయని ఆయన వెల్లడించారు. 2026 వైపు చూస్తే, డెయిరీని కేవలం ఆహారంగా కాకుండా విశ్వాసం, శాస్త్రం, ఆవిష్కరణలతో కూడిన రోజువారీ పోషణగా అభివృద్ధి చేయడమే భవిష్యత్తు వృద్ధికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారుని కేంద్రంగా పెట్టుకుని, ప్రత్యేకతను నిర్మించే సంస్థలే రాబోయే దశాబ్దాల్లో భారత డెయిరీ రంగాన్ని ముందుకు నడిపిస్తాయని శ్రీదీప్ ఎన్. కేశవన్ తెలిపారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి -గుర్రం పవన్ కుమార్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 10వ తేదీన చలో బస్ భవన్ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం హైదాబాద్ జోనల్ గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సికింద్రాబాద్‌లో మంగళవారం జరిగిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి సంవత్సరాలు గుడుస్తున్న తమ కోరిన నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దీనికి నిరసనగా మార్చి 10న బస్ భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపు నిస్తున్నట్లు ఆయన ఉద్యోగుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల సాధనలో తన వంతు పూర్తి సహాయం ఉంటుందని, ఉద్యోగులు చేపట్టే ప్రతి కార్యక్రమంలో తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి నిరంజన్, కార్యవర్గ అధ్యక్షులు రేణుక, రమేష్, కోశాధికారి మంగమ్మ, సికింద్రాబాద్ రీజినల్ అధ్యక్షులు బాలరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని పలు బస్ డిపోల నుంచి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ నూతన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం

### కొత్త ప్రజా ప్రతినిదులు సమాచారం అందించాలన్న కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా గెలిచిన విశ్వబ్రాహ్మణులకు త్వరలోనే సన్మాన కార్యక్రమం ఏర్పాటు చే స్తానని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. గెలిచిన అభ్యర్దులు తనకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి జాబితాను సరి చూసుకొని అందుకనుగుణంగా 15 రోజులలో సన్మాన కార్యక్రమం తేదీని, సమాయాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. గెలిచిన విశ్వకర్మ అభ్యర్దులు ప్రకటించిన రోజు హౌజ్ నెంబర్ 5-8-30 సాగర్ కాంప్లెక్స్ కాలనీ వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ రంగారెడ్డి జిల్లా 500070 అడ్రస్‌కు తమ వివరాలను పంపించాలని ఈ సందర్భంగా జగన్నాదం తెలిపారు.



## తెలంగాణ హైకోర్టు ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన ఎ.ఎస్. భాస్కర్‌గిరి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎ.ఎస్. భాస్కర్ గిరిని తెలంగాణ హైకోర్టు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. కేంద్రప్ర భుత్వం న్యాయ శాఖ చేసిన ఓ ప్రకటన ద్వారా విడుదల చేశారు. తన పై నమ్మకం ఉంచి నియమించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సికింద్రాబాద్ కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు తమ మిత్రుడు భాస్కర్ గిరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కాముని చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్

### ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దార్‌నగర్ ఇ బ్లాక్‌లో ఉన్న కాముని చెరువు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, హెచ్‌ఎండిఎ అధికారులు డిఇ రామారావు, స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాముని చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, అలాగే చెరువు చుట్టూ గ్రీనరీ అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం, వినోదానికి అనుకూలమైన ప్రదేశం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తి అయితే వర్షపునీటి నిల్వ పెరుగడమే కాకుండా భూగర్భ జలాల స్థాయి మెరురుగుపడుతుందని ఆమె తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించి నర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని హెచ్‌ఎండిఎ అధికారులను ఆదేశించారు. స్థానికుల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ పనులు చేపడుతున్నామని అన్నారు. అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అల్లాపూర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండిఎ అధికారులు, స్థానిక నాయకులు, అబ్దుల్ హమీద్, కృష్ణమరాజు, ఇ బ్లాక్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## పెట్టుబడి పేరుతో కోటి రూపాయలు మోసం

### హెూటల్ నుంచే నగదుతో పరార్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లో నీ అత్తపూర్ ప్రాంతానికి చెందిన యువ ఇంజినీర్ ఒకరూ పెట్టుబడి పేరుతో కోట్ల రూపాయల మోసానికి గురయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితుడు ఒమర్ షరీఫ్ తన స్నేహితుడు హమీద్ అలీ ద్వారా ఇతేషమ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడినట్లు తెలిపాడు. ఈక్విటీ, కరెన్సీ, ఆన్‌లైన్ బంగారం వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఇద్దరూ నమ్మించారు. వారి మాటలు నమ్మిన ఒమర్ షరీఫ్ కుటుంబ సభ్యుల నుంచి సమీకరించిన కోటి రూపాయల నగదును డిసెంబర్ ఇరవై ఒకటో తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హెూటల్‌లో పార్కింగ్ ప్రదేశంలో నిందితుడు కు అందజేసిన అనంతరం, నగదు తీసుకున్న కొద్దిసేపు వేచి ఉండమని చెప్పిన నిందితులు రెండు గంటల తర్వాత కనిపించకుండా పోయారనీ బాధితుడు పిర్యాదు లో పేర్కొన్నారు. అనుమానం వచ్చిన బాధితుడు హమీద్ అలీని హెూటల్ లాబీలో నిలదీయగా, ఇతేషమ్ నగదుతో పరారైనట్లు తెలిసింది. ఆ తర్వాత ఇద్దరూ అందుబాటులోకి రాలేదని బాధితుడు పిర్యాదులో పేర్కొన్నాడు.

# బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, సతీష్ గుప్తా, సముద్రాల శ్రీకాంత్, పవన్, సందీప్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, రవి వర్మ, విశ్వనాథ్, కృష్ణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌సాక్ కొనుగోలుతో సెమీకండక్టర్ రంగంలోకి విస్తరించిన వర్చుసా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఉత్పత్తి, వేదికల ఇంజనీరింగ్ సేవలలో అగ్రగామిగా నిలిచిన వర్చుసా సంస్థ, బెంగళూరుకు చెందిన సెమీకండక్టర్ ఇంజనీరింగ్ సంస్థ స్మార్ట్‌సాక్ సొల్యూషన్స్‌ను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక సముపార్జనతో వేగంగా వృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ పరిశ్రమలోకి వర్చుసా అధికారికంగా అడుగుపెట్టింది. చిప్ నుంచి క్లౌడ్ వరకు సంపూర్ణ సేవలను అందించే సామర్థ్యాన్ని ఈ కొనుగోలు మరింత బలోపేతం చేసింది.

స్మార్ట్‌సాక్‌ను వర్చుసాలో విలీనం చేయడం ద్వారా సిలికాన్ రూపకల్పన, ధృవీకరణ, ఎంబెడెడ్ వ్యవస్థల ఇంజనీరింగ్ రంగాల్లో లోతైన నైపుణ్యం సంస్థకు అందుబాటులోకి వచ్చింది. నెట్‌వర్క్, క్లౌడ్, అనువర్తన స్థాయి వరకు విస్తరించిన డిజిటల్ సాంకేతిక వ్యవస్థను రూపొందించే దిశగా వర్చుసా ముందడుగు వేసింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ మార్పుల ప్రభావంతో పెరుగుతున్న ఆధునిక సిలికాన్ అవసరాలను దీర్ఘకాలికంగా తీర్చడమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు సంస్థ తెలిపింది. ఈ కొనుగోలుతో భారతదేశంలో వర్చుసా సెమీకండక్టర్ ఇంజనీరింగ్ ఉనికి మరింత బలపడింది. బెంగళూరు, హుబ్లీ, హైదరాబాద్ నగరాలలో ఉన్న స్మార్ట్‌సాక్ ఇంజనీరింగ్ కేంద్రాలను ఏకీకృతం చేయడం ద్వారా ప్రపంచస్థాయి సేవల సామర్థ్యం పెరిగింది. హుబ్లీలోని ముఖ్యమైన రెండో స్థాయి సేవా కేంద్రంతో పాటు, వీఎల్ఎస్ఐ, భౌతిక రూపకల్పన, ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ రంగాలలో నైపుణ్యం కలిగిన 1,400కు పైగా ఇంజనీర్లు వర్చుసా బృందంలో చేరారు.

ఈ సందర్భంగా వర్చుసా ముఖ్య కార్యనిర్వాహక అధికారి నితేష్ బంగా మాట్లాడుతూ, "స్మార్ట్‌సాక్ సముపార్జన మా సంస్థకు మలుపు తిరిగిన ఘట్టం. సిలికాన్ ప్రాతమిక స్థాయి నుంచి వినియోగదారుల అనువర్తనాల వరకు సంపూర్ణ సేవలను అందించాలనే మా దృష్టిని ఇది సాకారం చేస్తుంది. కృత్రిమ మేధస్సు నమూనాలు మరింత సంక్లిష్టంగా మారుతున్న వేళ, స్వంత చిప్ రూపకల్పన సామర్థ్యాలు కీలకంగా మారుతున్నాయి" అని అన్నారు. స్మార్ట్‌సాక్ సంస్థ వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి భరత్ దేశారెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత నాయకత్వ బృందం కొనసాగుతుందని, అన్ని ప్రాజెక్టులు, వినియోగదారుల ఒప్పందాలు యథాతథంగా అమలవుతాయని సంస్థలు స్పష్టం చేశాయి. కృత్రిమ మేధస్సు, అంచు గణన వైపు ప్రపంచం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, శక్తి-సమర్థవంతమైన ఆధునిక చిప్ రూపకల్పనలో వర్చుసా ఆవిష్కరణలకు ఈ సముపార్జన బలాన్నిస్తుందని వెల్లడించారు.

# న్యూ ఢిల్లీలో 'గుడ్ సిటిజన్ కాన్సెప్ట్ స్కూల్' డైరెక్టర్ అయూబ్ ఖాన్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, వెంకటగిరిలో ఉన్న 'గుడ్ సిటిజన్ కాన్సెప్ట్ స్కూల్' వ్యవస్థాపకులు, డైరెక్టర్ అయూబ్ ఖాన్ జాతీయ స్థాయి గుర్తింపును పొందారు. విద్యా రంగంలో ఆయన అందిస్తున్న విశేష సేవలకు, విద్యా ప్రమాణాల పట్ల ఆయనకున్న అంకితభావానికి గుర్తింపుగా 'ఆత్మనిర్భర్ భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు' ఆయనకు దక్కింది. డిసెంబర్ 22న న్యూఢిల్లీలోని ఇండియన్ కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ (స్పీకర్ హాల్)లో జరిగిన ఘనమైన కార్యక్రమంలో అయూబ్ ఖాన్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు ప్రధానోత్సవ విశేషాలు: గ్లోబల్ సొసైటీ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ గ్రోత్, ఆల్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ మరియు ఎకనామిక్ గ్రోత్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. జాతీయ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో వ్యక్తిగత పాత్ర అనే అంశంపై జరిగిన సెమినార్‌లో భాగంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ప్రముఖుల చేతుల మీదుగా గౌరవం: మాజీ కేంద్ర మంత్రి నాగమణి, ఢిల్లీ మంత్రి శ్రీ పర్వేష్ వర్మ, ఢిల్లీ అసెంబ్లీ మాజీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్, ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ హరిపాల్ రావత్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో అయూబ్ ఖాన్ ఈ గౌరవ మెమెంటోను స్వీకరించారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తాను చేస్తున్న కృషికి ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, ఈ గౌరవం తన విద్యా సంస్థకు మరియు సహకరించిన వారందరికీ అంకితమని పేర్కొన్నారు

# శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలో పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్‌లోని సురభి కాలనీలో పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి పార్క్‌ను పరిశీలించి, అక్కడ వాకింగ్‌కు వచ్చే వాకర్స్‌ను స్వయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, వాకింగ్‌కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాకింగ్ ట్రాక్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్క్ చుట్టుపక్కల మొక్కలు నాటడం, ఫుట్‌పాత్‌లపై బెంచీలు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులకు మరింత సౌకర్యాలు కల్పించాలని సూచించారు.రాబోయే తరాలకు పచ్చదనాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పార్కులను సంరక్షించుకోవాలి అని స్థానికుల ను కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ విక్రమ్ చంద్ర, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ వాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు బస్వరాజ్, బసవయ్య, కోదండరాం, సెక్రటరీ భాను, వైస్ ప్రెసిడెంట్ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు చంద్రశేఖర్, అజయ్, దుర్గాప్రసాద్, శేఖర్, రమణ కుమార్, భాస్కర్, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, సుధారాణి, లక్ష్మి, జయ, యామిని, కవిత, వాణి, యూ బీడీ సూపర్వైజర్ గోపాల్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో న్యూటన్ స్కూల్ ప్రాధాన్యత బలోపేతం

Newton School

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో న్యూటన్ స్కూల్ టెక్ ఎడ్యుకేషన్ రంగంలో తన ప్రాధాన్యతను క్రమంగా బలపరుస్తోంది. దేశవ్యాప్తంగా న్యూటన్ స్కూల్ సాధించిన 4,500కు పైగా టెక్ ప్లేస్‌మెంట్లలో హైదరాబాద్ నుంచి వచ్చిన ఫలితాలు కీలకంగా నిలిచాయి. ఈ నగరం నుంచి వందలాది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి పరిశ్రమలో అడుగుపెడుతున్నారు.

హైదరాబాద్ నుంచే సుమారు 500 మంది విద్యార్థులు వివిధ టెక్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. వీరి నియామకాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యువతకు కెరీర్ ప్రారంభ దశలోనే మంచి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రాంతీయంగా టెక్ ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని ఇది సూచిస్తోంది.

ప్లేస్ అయిన విద్యార్థుల్లో 58.6 శాతం మంది టియర్%-%3 కాలేజీలకు చెందినవారిగా ఉండటం విశేషం. సేవలు తక్కువగా అందే విద్యా నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే న్యూటన్ స్కూల్ లక్ష్యానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతిభకు తగిన అవకాశాలు అందుతున్నాయని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

అత్యుత్తమ పనితీరు కనబరిచిన విద్యార్థులు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీలను సొంతం చేసుకున్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో న్యూటన్ స్కూల్ అత్యధికంగా రూ.1.5 కోట్ల వార్షిక వేతన ప్యాకేజీని నమోదు చేసింది. టాప్ 10 శాతం విద్యార్థులు రూ.18 లక్షల వరకు ప్యాకేజీలు పొందడం గమనార్హం.

స్టార్టప్‌లు, జీసీసీలు, అగ్ర ఎంఎన్‌సీల్లో న్యూటన్ స్కూల్ గ్రాడ్యుయేట్లకు పెరుగుతున్న డిమాండ్ కనిపిస్తోంది. హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ఎకోసిస్టమ్‌లో న్యూటన్ స్కూల్ శిక్షణ పొందిన విద్యార్థులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ ప్లేస్‌మెంట్ ఫలితాలు సూచిస్తున్నాయి.

# అగర్వాల్ సమాజ్ ప్రీ గెట్ టు గెదర్ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రీ గెట్ టుగెదర్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని వయసుల సభ్యుల కోసం వివిధ ఆటలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి వికాస్ కిషన్ జీ, ఖజానాదారు అంచల్ గుప్తా, ఐపిపి మణీష్ అగర్వాల్, అలాగే నర్సింగి గోశాల ప్రధాన కార్యదర్శి సురేష్ అగర్వాల్, గోశాల ఖజానాదారు కైలాష్ దాలియా, సంయుక్త కార్యదర్శి శ్రీగోపాల్‌జీ సోనీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులందరినీ అబిడ్స్ శాఖ కార్యవర్గ సభ్యులు సత్కరించారు. అబిడ్స్ శాఖ అధ్యక్షులు పురుషోత్తం దాస్ గుప్తా సభకు వచ్చిన సభ్యులందరికీ స్వాగతం పలికారు. రాబోయే నూతన సంవత్సరం 2026 సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అబిడ్స్ శాఖలో సభ్యత్వాన్ని పెంచాలని, కొత్త కార్యక్రమాలను నిర్వహించాలని సభ్యులను కోరారు. కార్యక్రమానికి హాజరైన సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబిడ్స్ శాఖ అధ్యక్షులు పురుషోత్తం దాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ప్రమోద్ అగర్వాల్, కార్యదర్శులు సంజయ్ అగర్వాల్, నీనా అగర్వాల్ జైన్, ఐపిపి మణీష్ అగర్వాల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అనిరుధ్ గుప్తాజీ, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కిషన్ జీ, ఖజానాదారు అంచల్ గుప్తా, దినేష్ రుంగ్టా జీ, రాజేందర్ జాలన్ జీ, అనికేత్ జాలన్ , శాఖకు చెందిన ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# 'రిషి' మ్యూజికల్ ఈవెంట్స్ నాలుగో వార్షికోత్సవం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : త్యాగరాయగానసభలో రిషి-మ్యూజికల్ ఈవెంట్స్ నాలుగో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. డా.పొత్తూరి రంగారావు(కళాదర్బార్), డా.గుండ్రపు రాజ్‌కుమార్(గాయకుడు), నిర్మల కామేశ్(గాయని)లను ఘనంగా సత్కరించారు. 'వంశీ'రామరాజు ,'తేజోప్రభ' సంపాదకులు దేవులపల్లి ప్రభాకరరావు అతిథులుగా హాజరయ్యారు. యోగితా అక్కిరాజు ఆధ్వర్యంలో సుమారు 42మంది గాయనీ గాయకులు 12గంటల పాటు పాటలను పాడి సమ్మోహనపరిచారు. అక్కిరాజు ప్రభంజన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి రిషి-సంస్థను అభినందించారు.రిషి సంస్థ ప్రతి నెల ఒక సినీసంగీత విభావరిని నిర్వహిస్తూ ఔత్సాహిక గాయనీ గాయకులు ఓ వేదికను ఇవ్వడం ప్రశంసనీయమన్నారు.

# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

- టీయూడబ్ల్యూజే డిమాండ్ •రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి
- 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళనకు పిలుపు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ కోశాధికారి పి.యోగనంద్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా మీడియా కార్డును తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, కోశాధికారి యోగానంద్ లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. ఐ జేయు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

**27 న కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు...** ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అప్పటిలోపు ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రకటించారు.

## ఇందిరమ్మ క్యాంటీన్‌లో రూ.5 లకే రుచికరమైన అల్పాహారం : ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ మాధవ నగర్ కాలనీ,మియాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లో రూ.5కే ఆల్పాహారం పథకాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని డీసీ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి ఎఎంఓహెచ్ రవికుమార్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, పేదవాడు ఉదయం పూట ఆకలితో అలమటించకూడదనే మహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5కే ఆల్పాహారం పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ లో నేటి నుంచి రుచికరమైన అల్పాహారము కూడా అందుబాటులోకి వచ్చాయి అన్నారు.ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరి, వడ, ఉప్మా, పొంగల్ వంటి నాణ్యమైన మరియు రుచికరమైన టిఫిన్లను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం భోజనం కూడా కేవలం రూ.5కే అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలని ఏకైక ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, చుట్టుపక్కల కాలనీల వాసులు, ప్రయాణికులు, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని చాణక్య పురి అయ్యప్ప దేవాలయంలో సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చిన్న కుమారుడు శివాంక్ ముఖ్య అతిథిగా హజరై స్వాములకు, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్ రాందాస్ ముదిరాజ్, కన్నా, యాదగిరి, శోభన్ ముదిరాజ్, రాజు, శ్రీధర్, సాయి, సురేష్ సింగ్, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు



## పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

### మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. నార్త్ లాలాగూడకు చెందిన మహమ్మద్ యాకుబ్ తీవ్ర అస్వస్థతకు గురై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించడంతో ఆయనను ఆదుకొనేందుకు, వైద్య సేవలకు వీలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సి. పత్రాలను సమకూర్చి అందించారు. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.1.50 లక్షల మేరకు ఎల్.ఓ.సి. పత్రాలను కార్పొరేటర్ సామల హేమ, సమన్వయ కర్త రాజ సుందర్, స్థానిక నేతల సమక్షంలో అందించారు.

## పేదింటి యువతి పెళ్లికి పిట్టల నాగరాజు ఆర్థిక సహాయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ వినాయక్ నగర్ డివిజన్ సీనియర్ నేత పిట్టల నాగరాజు మంగళవారం ఓ పేదింటి యువతి పెళ్లికానుకగా ఆమెకు ఒక పట్టు చీర, పెళ్లి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. కాప్రా సర్కిల్ వంపుగూడ సాయిబాబా నగర్ లో తండ్రి లేని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఫర్జానా బేగం నిక్కా ఈ నెల 25న జరుగనుంది. నిరుపేద కుటుంబం కావడంతో నిక్కా ఖర్చుల కోసం ఆమె తల్లి జాంగిర్ బి సాయం కోరింది. వారి బంధుమిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న పిట్టల నాగరాజు మంగళవారం వారింటికి వెళ్ళి నవ వధువు కు ఒక పట్టు చీర, పెళ్లి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజే శారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు మాట్లాడుతూ పేదలకు సాయప డటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పేదల సేవ చేయడంలోనే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. తండ్రి లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఫర్జానా బేగంకు ఓ అన్నగా, ఆమె పెళ్ళి కానుకగా ఒక పట్టు చీర, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ 10,000 అందజేశానని చెప్పారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని, పేదలకు తన వంతు సేవలంది స్తున్నానని ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తన స్వంత డబ్బులు వెచ్చించి పేదలకు ఉపయోగపడే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగి స్తున్నట్లుగా ఆయన చెప్పారు. ఆడంబరా లకు పోయి డబ్బులు వృధా చేయకుండా పేదలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్ర మాలు చేపట్టాలని పిట్టల నాగరాజు సూచిం చారు. ఈ కార్యక్రమంలో పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# "మాస్" నూతన కమిటీలో మరో 63 గురు

● బీసీ ఉద్యమంలో దూసుకెళ్తున్న ● మన ఆలోచన సమితి సాధన సమితి ● ఉత్సాహంగా పనిచేసిన వారికి పదవులు

● బీసీ ఉద్యమంలో ఉత్సాహంగా పనిచేస్తే మరికొందరికి అవకాశం ● "మాస్" అధ్యక్షుడు కటకం నర్సింగరావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన రాష్ట్ర కమిటీ మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర కమిటీ 63 మందితో కొత్త వాళ్లను కమిటీ లో నియమించడం జరిగింది. ఏడాదికాలంగా మన ఆలోచన సమితిలో చురుగ్గా పాల్గొంటున్న బీసీ ఉద్యమాన్ని విస్తరిస్తున్న సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యమంలో పాల్గొన్న వారికి అవకాశం కల్పించినట్లు మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు. ఆలోచన సాధన సమితి ఉపాధ్యక్షులుగా రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్, బొమ్మ హనుమంతు నేత, మాచర్ల ఉప్పలయ్య రజక, ప్రొఫెసర్ గడ్డం కృష్ణ (వరంగల్), డోలి సత్యనారాయణ గంగపుత్ర, మర్రిపల్లి బాసరయ్య (సిరిసిల్ల), కార్యదర్శులుగా అమృతం మార్కండేయులు, సామ పృథ్వీరాజ్, దుబ్బాక రవి గంగపుత్ర సహాయ కార్యదర్శులుగా మారోజు రాజు చారి, శ్రీనివాస్ అరెకటిక, బొలగం నరేష్ గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మున్నూరు రమేష్, బొల్లం హేమంత్ ముదిరాజ్, జంగాల శివ కుమార్ యాదవ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మద్ది శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బిట్ల శ్రీనివాస్ నేత, సిరికొండ రాధిక రజక, నిమ్మల సత్యం రజక, సిరికొండ రవీందర్ గంగపుత్ర, సకిలిమెట్ల ప్రభాకర్ నాయీ, కలవల నర్సయ్య మున్నూరు, పిప్పిరి లింబాద్రి గంగపుత్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మునగాల మురళి కృష్ణ చారి, పెద్దగొల్ల ఎల్లన్న యాదవ్, కాసువజ్జల విద్యాసాగర్ చారి, చరక శంకర్ గంగపుత్ర, ఉప్పల వెంకటేష్ రజక, పద్మజ రజక లో నియమితులయ్యారు. ప్రచార కార్యదర్శులుగా దువ్వల శ్రీకాంత్ గంగపుత్, గుడిసె ప్రభు గంగపుత్ర లు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఇందిరాల రమేష్ చారి, నీలి వెంకట కిషోర్ నేత, చింత ఆనంద్ నేత, బొబ్బిలి రామచంద్రన్ గౌడ్, శ్రీనివాసు మున్నూరు, వెంకటేష్ నేత, బొడ్డుపల్లి మధు రజక, సత్యం రజక, బంగ్లా నరేష్ రజక, శంకర్ రజక, దూదిగామ వీరయ్య రజక, విప్లవ కుమార్ రజక జంపాల రాజు నాయి, వెంకటేష్ గౌడ్ (పాలకుర్తి, శ్రీధర్ ముదిరాజ్, పెంతం ప్రసాద్ గంగపుత్ర, ఆకుల ప్రవీణ్ మున్నూరు, చిత్రాల చంద్రశేఖర్ నేత, కృష్ణమూర్తి గౌడ్, పులి మామిడి నరసమ్మ రజక, పూస రవి గంగపుత్ర, వడ్ల హరిశంకరా చారి, బైరమోని నారాయణ గౌడ్, బాల మల్లేష్ గౌడ్, మాదర బోయిన నరసయ్య గంగపుత్ర తదితరులు నియమితులయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మెట్ట కాడి ప్రభాకర్ ముదిరాజ్, సంగిశెట్టి నరసింహ నేత (అడ్వకేట్), ఇలా అశోక్ గంగాపుత్ర (ఆదిలాబాద్) లను నియమించినట్లు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు. బీసీ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తే మరికొందరు కూడా కమిటీలో అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు.

# రేపు నరేన్ గార్డెన్స్ మియాపూర్‌లో
# 26వ పద్మశాలి మేళా

● పద్మశాలి కుల బాంధవులకు స్వాగతం

● కుటుంబ సభ్యులతో హాజరు కావాలని విజ్ఞప్తి

● 26వ పద్మశాలి మేళా కమిటీ చైర్మన్ చాగండ్ల నరేంద్రనాథ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గం టల నుండి సాయంత్రం 6 గంటల వరకు మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో 26వ పద్మశాలి మేళా నిర్వహించబడునని మేళా కమిటీ చైర్మన్ చాగండ్ల నరేం ద్రనాథ్ కోరారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పద్మశాలి మేళాలో ప్రతి ఏడాది వేలాదిమంది పాల్గొంటున్నారని ఈ సంవత్సరం కూడా అదేవిధంగా హాజరు కావాలని ఆయన కోరారు. ప్రియమైన పద్మశాలి కుల బంధువులారా ముందుగా మీకు నమస్కారం. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పద్మశాలి మేళాలో వధూ వరుల పరిచయ వేదిక, మహిళలకు, పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఈ మేళా కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, సినీ నటి, నటులు హాజరవుతున్నారు. ఈ మేళా కార్యక్రమంలో ప్రముఖులకు సన్మానం చే యబడునని తెలిపారు. ఈ మేళాకు మీరు కూడా కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. హాజరైనటువంటి అందరికీ భోజన వసతి ఏర్పాటు చేసినట్లు 26వ పద్మశాలి మేళా కమిటీ చైర్మన్ చాగండ్ల నరేంద్రనాథ్ తెలిపారు.

# పద్య నాటకోత్సవాలు...!!



ఆరాదన సంస్థ లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 17వ పద్య నాటకోత్సవాలు త్యాగరాయ గాన సభ లో ప్రారంభమయ్యాయి. బైసా దేవదాసు తదితరులు అతిథులుగా హాజరయ్యారు.ఎం. అర్జున్ రావు సురభి వెంగమాంబ సుదర్శన్ గురునాదా చారి లను సత్కరించారు : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధితులకు అండగా ఉంటాం

● బిజెపి రాష్ట్ర నాయకులతో చర్చించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం ● ఒకవైపు హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేత

● మరోవైపు రోడ్డు విస్తరణ పేరుతో చిన్న వ్యాపారులకు నష్టం ● నష్టపరిహారాన్ని చెల్లించాలి: బిజెపి నేతలు డిమాండ్





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుడ్ విల్ హొటల్ చౌరస్తా నుండి జయశంకర్ కాలనీ వరకు రోడ్డు విస్తరణ లో భాగంగా ఇండ్లను షాపులను జిహెచ్ఎంసి అధికారులు జెసిబిలతో కులగొట్టిన సందర్భంగా మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో కులగొట్టిన ఇండ్లను పరిశీలించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ నరేష్ కొరడాల, బిజెపి కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి, బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, కేశవ్ రావు, నరేందర్ రెడ్డి లు స్థానిక నాయకులతో కలిసి పాల్గొనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా ఇండ్లను కూలగొట్టడం సరైనది కాదు వెంటనే బాధితుల కు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, రాజు, రమేష్,రాంరెడ్డి, వంశీ రెడ్డి, నర్సింగ్ యాదవ్,ే ంపన్ రాజు, లక్ష్మణ్, కుమార్ చారి,కమల్, నరసింహ రెడ్డి,భారత్, సురేష్, అంజన్న, నర్సింహ, రాజు కుమార్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలనీలలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని దుర్గానగర్, నర్సింహా రెడ్డి నగర్ లలో మంగళవారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుర్గా నగర్ కాలనీవాసుల కోరిక మేరకు హార్టికల్చర్ సూపర్ వైజర్ రాజు తో కలిసి చెట్ల ట్రిమ్మింగ్ కార్యక్రమాన్ని పరిశీ లించారు. అనంతరం కార్పొరేటర్ నరసింహా రెడ్డి నగర్ లో పర్యటించారు. ఇక్కడున్న కమ్యూనిటీ హాల్ వద్ద బోర్ వెల్ రిపేర్, పైప్ లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఓల్డ్ మల్కాజిగిరి బొడ్రాయి వద్ద హార్టికల్చర్ డిపా ర్ట్మెంట్ ద్వారా గ్రీనరీ డెవలప్మెంట్ పనులను పరిశీలించారు. అనంతరం విష్ణుపురి ఎక్స్ టెన్షన్ కాలనీలో రెండు లైన్లలో వాటర్ వర్క్స్ పైప్ లైన్ వేయడం వల్ల రోడ్డు డ్యామేజ్ అయిందని, సిసి రోడ్డు వేయించాలని కాలనీ వాసులు, కార్పొరేటర్ శ్రవణ్ కు వినతి పత్రా న్ని అందజేశారు. దీనికి ఆయన స్పందించి, జిహెచ్ఎం సి ఏ.ఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ ను పిలిపించి వెంటనే ఈ పనులు మొదలు పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్చన, చారీ,సచిన్,శ్రీనివాస్, సునీతా, కిరణ్ కుమార్, నారాయణ స్వామి, స్వరాజ్య లక్ష్మి, నిఖిల్ కుమార్, బాల కృష్ణ, నర్సింహా రెడ్డి, బాబు రావు, రవీందర్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నది జలాలపై ప్రజల మధ్య మళ్ళీ ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తున్న మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్

### తీవ్రంగా ఖండించిన తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి నదీజలాల మీద మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి జల దోపిడి చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టించి మళ్ళీ ప్రాంతీయ విభేదాలు సృష్టించాలనే కుయుక్తులను తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ మరియు చంద్రబాబు నాయుడిపై అబద్ధపు ప్రచారాలు చేసి చేసి అధికారంలోకి వచ్చారు. మళ్లీ ఇప్పుడు అవే అబద్ధపు ప్రచారాలతో తెలంగాణ సెంటిమెంట్‌ను రాజేసి తెలుగు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు సృష్టించాలని కేసీఆర్ చూస్తున్నాడని పేర్కొన్నారు. తెలంగాణరాష్ట్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో చాలా చోట్ల ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడంతో జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకొని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరి 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎందుకు ఆ ప్రాజెక్టుని పూర్తి చెయ్యలేదో ముందు తెలంగాణ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో కోట్ల రూపాయలు చేతులు మారాయని తన సొంత కూతురు కవిత గారు దుమ్మెత్తి పోస్తుంటే వాటికి సమాధానం చెప్పకుండా 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడును విమర్శించడమేమిటని ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక 2 సంవత్సరాలు ఫాంహౌస్‌లో పడుకొని మళ్లీ ఇప్పుడు ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్నా ఇంకా చంద్రబాబును విమర్శించడం విడ్డూరంగా ఉంది. కేసీఆర్ నీ మాయ మాటలు ప్రజలు ఒక నమ్మరని, తమరు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.

# ఫిబ్రవరి 6,8 వరకు హైటెక్స్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అగ్ర సంస్థ అయిన క్రెడాయ్ హైదరాబాద్, ఫిబ్రవరి 6 నుంచి 8, 2026 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హాల్ 4లో 'క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026'ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. విశ్వసనీయత, పారదర్శకత, నైతిక విలువలపై దృష్టి సారించిన ఈ ప్రదర్శన ద్వారా గృహ కొనుగోలుదారులను "శాశ్వతంగా స్థిరపడండి" అనే సందేశంతో ఆహ్వానించనుంది. ఈ ప్రాపర్టీ షో క్రెడాయ్ యొక్క దీర్ఘకాల సిద్ధాంతాలను ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు. 2026 ఎడిషన్‌కు 'పర్మనెంట్ హో జావో' అనే థీమ్‌ను ఎంచుకోవడం ద్వారా హైదరాబాద్‌ను భద్రతతో కూడిన శాశ్వత నివాస నగరంగా, పెట్టుబడులకు అనుకూలమైన కేంద్రంగా ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నగరం స్థిరమైన అభివృద్ధి, అవకాశాలు మరియు జీవన నాణ్యతకు ప్రతీకగా ఎదుగుతున్నదనే అంశాన్ని ఈ ప్రదర్శన హైలైట్ చేయనుంది. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బి. జగన్నాథ్ రావు, జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కిరణ్ రెడ్డి, ప్రాపర్టీ షో కన్వీనర్ సుశీల్ కుమార్ జైన్, కో కన్వీనర్ ఎన్. వేణుగోపాల్ తదితరులు ఈ ప్రకటన చేశారు. ఈ ప్రదర్శనలో క్రెడాయ్ సభ్య డెవలపర్లకు చెందిన రెరా ఆమోదిత ప్రాజెక్టులు మాత్రమే ప్రదర్శించబడతాయని, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాట్లు, కార్యాలయ స్థలాలతో సహా విస్తృత ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలమైన ప్రాథమిక అంశాలతో ముందుకు సాగుతోందన్నారు. స్థిరమైన పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడిదారుల విశ్వాసం నగరానికి బలం చేకూరుస్తున్నాయని చెప్పారు. కోకాపేట్, నియోపోలిస్, రాయదుర్గం, బాచుపల్లి వంటి ప్రాంతాల్లో జరిగిన భూముల వేలాలు హైదరాబాద్‌ను దేశంలోని అత్యంత లిక్విడ్, ప్రీమియం మార్కెట్లలో ఒకటిగా నిలిపాయని, ఇది గృహ కొనుగోలుదారులకు సరైన పెట్టుబడి కాలమని పేర్కొన్నారు. అదే విధంగా, ప్రెసిడెంట్ ఎలెక్ట్ జగన్నాథ్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ ఇప్పుడు కేవలం టెక్నాలజీ హబ్ మాత్రమే కాకుండా జీవనశైలి, క్రీడలు, పర్యాటకం, పెట్టుబడులకు గ్లోబల్ గమ్యస్థానంగా ఎదుగుతోందన్నారు. జనరల్ సెక్రటరీ క్రాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ స్థిరమైన, సమ్మిళిత పట్టణ అభివృద్ధికి క్రెడాయ్ కట్టుబడి ఉందని, ఈ ప్రాపర్టీ షోలో కుటుంబ, వెల్నెస్, సీనియర్ ఫ్రెండ్లీ జోన్‌లతో సందర్శకులకు మెరుగైన అనుభవం అందించనున్నట్లు తెలిపారు. విశ్వసనీయమైన ప్రాజెక్టులతో సురక్షిత గృహ నిర్ణయాలు తీసుకోవాలని గృహ కొనుగోలు దారులను ఆయన ఆహ్వానించారు.

# సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై గల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం, న్యాయం, త్యాగానికి ప్రతీక అయిన వాసవీ మాత ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతకముందు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ నేటి శంకర్ గుప్తా, ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మన్ కాశం కైలాసం గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు గుప్తా, ట్రెజరర్ మహంకాళి సురేష్ గుప్తా, అడిషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, జాయింట్ సెక్రెటరీ అంగడి సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు లక్ష్మీనరసయ్య గుప్తా, షెర్విరాల కృష్ణమూర్తి గుప్తా, పులిగిల్ల నర్సింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా, డివిజన్ మైనార్టీ నాయకులు అజమ్, నాయకులు పాపులు గౌడ్, బాబు గౌడ్, మల్లేష్ గౌడ్, జైహింద్, బ్రహ్మానంద చారి, అంజయ్య, మహేందర్, నాని, విగ్నేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూఎస్ఏ గ్రాండ్ నేషనల్స్‌లో 4వ స్థానంలో నిలిచిన హైదరాబాద్ రేసర్ అగస్త్యే చంద్రశేఖర్

## భారత బీఎంఎక్స్ రంగానికి అంతర్జాతీయ గుర్తింపు




హైదరాబాద్, మేజర్‌న్యూస్: అమెరికాలోని తులసా, ఓక్లహోమా సిటీలో నవంబర్ 26 మరియు 30, 2025 మధ్య జరిగిన యూఎస్ఏ గ్రాండ్ నేషనల్స్‌లో 16 ఏళ్ల అగస్త్యే చంద్రశేఖర్ తన వయస్సు విభాగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 48 మంది రైడర్లలో 4వ స్థానంలో నిలిచి తిరిగి వచ్చాడు. అగస్త్యే భారత్ నుంచి తొలి, ఏకైక బీఎంఎక్స్ రేసర్‌గా నిలిచారు. ఇతను 2023 నుండి దేశం కోసం అంతర్జాతీయ పతకాలను గెలుచుకుంటూ శిక్షణ పొందుతున్నాడు. బీఎంఎక్స్ అనేది సైక్లింగ్‌లో ఒక రకం. ఒలింపిక్స్‌లో ఇందులో రెండు విభాగాలు ఉన్నాయి. అవి బీఎంఎక్స్ రేసింగ్ (రేస్ ట్రాక్‌పై వేగంగా వెళ్లే విభాగం), బీఎంఎక్స్ ఫ్రీ స్టైల్ (సృజనాత్మకమైన విభాగం). యూఎస్ఏ గ్రాండ్ నేషనల్స్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బీఎంఎక్స్ రేస్‌గా పరిగణిస్తారు. దీని కోసం రైడర్లు ఏడాది పొడవునా శిక్షణ పొందుతారు. ఏ రైడర్‌కు కూడా అదనపు ప్రయోజనం కలగకుండా ఉండేందుకు, ప్రతి సంవత్సరం ఈ రేసు కోసం ప్రత్యేకంగా ఒక కొత్త ట్రాక్‌ను నిర్మిస్తారు. "అలాంటి పెద్ద వేదికపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం, గుర్తింపు పొందడం, దేశం కోసం పతకాన్ని గెలవడం నాకు చాలా గర్వకారణంగా ఉంది" అని అగస్త్యే పేర్కొన్నాడు. శిక్షణ సౌకర్యాల పరంగా చూస్తే ఈ ఫలితం చాలా కీలకమైనది. నివేదిక ప్రకారం, ప్రస్తుతం భారతదేశంలో శిక్షణకు లేదా రేసింగ్ కోసం ఎటువంటి బీఎంఎక్స్ ట్రాక్ లేదు. దగ్గరలో ఉన్న ట్రాక్ మలేషియాలో ఉంది. అగస్త్యే తన శిక్షణ మరియు రేసింగ్ కోసం మలేషియాలోని నిలాయ్, అమెరికాలోని లాస్ వేగాస్‌లకు వెళ్లి శిక్షణ తీసుకుంటాడు. అతని ప్రధాన కోచ్ కానర్ ఫీల్డ్స్ లాస్ వేగాస్‌లో ఉంటారు. మిస్టర్ ఫీల్డ్స్ 2016 రియో ఒలింపిక్స్‌లో అమెరికా తరపున బిఎంఎక్స్ రేసింగ్‌లో బంగారు పతకం సాధించిన ఒలింపియన్, ప్రపంచ ఛాంపియన్ కూడా. అగస్త్యే ప్రయాణం గురించి అతని తల్లిదండ్రులు చంద్రశేఖర్, అనూప మాట్లాడుతూ, "ఏ అథ్లెట్ జీవితం కూడా సులభం కాదు, మా విషయంలో ఇది ఇంకా కొన్ని స్థాయిలు కష్టతరమైనది. ఒక కుటుంబంగా మేము మరియు మా కోచ్‌లు అగస్త్యేని ఒలింపిక్స్‌లో చూడాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాము. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్‌ఎఐ జనరల్ సెక్రటరీ మిస్టర్ మణిందర్ సింగ్ గురించి మేము ప్రత్యేకంగా చెప్పాలి. ఆయన మమ్మల్ని దేశవిదేశాల్లో పర్యటించేలా ప్రోత్సహిస్తూ, మా డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఎప్పుడూ సులభంగా జరిగేలా చూస్తున్నారు" అని తెలిపారు. అమెరికా సర్క్యూట్‌లో అగస్త్యే ఇటీవలి ఫలితాలను పరిశీలిస్తే.. అక్టోబర్ 31 మరియు నవంబర్ 2 మధ్య మూడు రోజుల పాటు ఫీనిక్స్‌లో జరిగిన అరిజోనా నేషనల్స్‌లో అతను అద్భుత ప్రదర్శన చేశాడు. అక్కడ ఐదు రేసుల్లో పాల్గొని నాలుగు స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని గెలుచుకున్నాడు. అంతకుముందు అక్టోబర్ 18న లాస్ వేగాస్‌లో జరిగిన నెవాడా స్టేట్ ఛాంపియన్‌షిప్స్‌లో కూడా అతను బంగారు పతకాన్ని సాధించాడు. సెప్టెంబర్ 15 నుండి కొలరాడో మరియు లాస్ వేగాస్‌లలో జరిగిన కొన్ని క్లబ్ రేసుల్లో కూడా పాల్గొని విజయం సాధించాడు. అగస్త్యే ప్రొఫైల్ ప్రకారం, ఫిబ్రవరి 11, 2023న మలేషియా బిఎంఎక్స్ నేషనల్స్‌లో రజత పతకాన్ని సాధించడం ద్వారా అతను చరిత్ర సృష్టించాడు. బిఎంఎక్స్ రేస్ విభాగంలో ఒక భారతీయుడు పతకం సాధించడం ఇదే మొదటిసారి. 2022లో తగిలిన గాయాల నుండి కోలుకుని 2023లో అతను తిరిగి తన ఫామ్‌ను చాటుకున్నాడు. అదే ఏడాది ఏప్రిల్ నుండి జూన్ వరకు లాస్ వేగాస్‌లో కానర్ ఫీల్డ్స్ వద్ద ప్రత్యక్ష శిక్షణ ప్రారంభించాడు. ఆ మూడు నెలల కాలంలో, మే 3 నుండి 6 మధ్య తులసా



(ఓక్లహోమా)లో జరిగిన యూఎస్ఏ బిఎంఎక్స్ నేషనల్స్‌లో 3, 2 మరియు 3వ స్థానాల్లో నిలిచి పోడియం ఫినిష్ చేయడంతో పాటు, ఐదు క్లబ్ రేసుల్లో విజయం సాధించాడు. 2024లో కూడా యూఎస్ఏ రేసుల్లో పతకాలు గెలుస్తూ తన విజయ పరంపరను కొనసాగించాడు. అగస్త్యే దీర్ఘకాలిక ఒలింపిక్ ఆశయాలలో ఈ దశ ఒక పునాది వంటిదని నివేదిక పేర్కొంది. 2032లో బ్రిస్బేన్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా అతను ముందుకు సాగుతున్నాడు. **ప్రస్తుత బృందం...** ప్రధాన కోచ్: కానర్ ఫీల్డ్స్, లాస్ వేగాస్, నెవాడా (3 సార్లు ఒలింపియన్, 2016 ఒలింపిక్స్ బంగారు పతక విజేత, యుఎస్ఏ బిఎంఎక్స్ ప్రపంచ ఛాంపియన్, పాన్–అమెరికన్ ఛాంపియన్)కోచ్: హంజా ఖాన్, వాల్‌రైడ్ పార్క్, హైదరాబాద్ పెర్ఫార్మెన్స్ కోచ్: కమలేష్ తిగుళ్ల, హైదరాబాద్ టీమ్: గోల్డ్ కోస్ట్ – డేలైట్, యుఓఎస్ఏ ఫిజియో: డాక్టర్ షిఫ్రా ఫెర్నాండెజ్, సిఎస్ఎస్‌హెచ్ హైదరాబాద్ న్యూట్రిషనిస్ట్: అరుణ ప్రసాద్, బెంగళూరు సైకాలజిస్ట్: జూలీ అయ్యర్, హైదరాబాద్ పోషకులు పాట్‌రోన్స్ నెక్స్‌జెన్ స్పోర్ట్స్ ఫౌండేషన్, జెనోటి స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ పార్ట్నర్స్: ఎఎస్‌సి స్పోర్ట్స్ 360 శిక్షణ స్థావరాలు: లాస్ వేగాస్ మరియు మలేషియాలోని రేస్ ట్రాక్‌లుబీ హైదరాబాద్‌లోని పంప్ ట్రాక్, జిమ్నాసియం.

# పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రదానం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కొంత ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత గ్రామం తను చదువుకున్న పాఠశాల అయిన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ మేనేజర్ లక్ష్మీ రామచందర్ తన తల్లిదండ్రులు శామమ్మ నరహరి జ్ఞాపకార్థం. ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు అందజేసి ప్రారంభిం చారు. .అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న 152 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందచేశారు.. .భవిష్య త్తులో గ్రామ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని హైదారాబాద్ ప్రెస్ క్లబ్ మేనేజర్ లక్ష్మీ రామచందర్ పేర్కొన్నాడు. పాఠశాలలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు లక్ష్మీ రామచందర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక నాగరాజు, ఉప సర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



